


నిమ్మకాయల ధరలు


తెనాలిటౌన్: తెనాలి మార్కెట్‌యార్డులో శనివారం క్వింటా నిమ్మకాయలు కనిష్ట ధర రూ.6,000, గరిష్ట ధర రూ.8,300, మోడల్ ధర రూ.7,000 వరకు పలికింది.



సాగర్ నీటిమట్టం

విజయపురిసౌత్: నాగార్జునసాగర్ జలాశయ నీటిమట్టం శనివారం 545.10 అడుగుల వద్ద ఉంది. ఇది 199.1162 టీఎంసీలకు సమానంగా ఉంది.

కరోనా జీరో



గుంటూరు మెడికల్: గుంటూరు జిల్లా వ్యాప్తంగా శనివారం కరోనా పాజిటివ్ కేసు ఒక్కటి కూడా నమోదు లేదు. అలాగే జిల్లాలో మరణాలు కూడా ఎక్కడా లేవని వైద్య వర్గాలు తెలిపాయి.



శ్రీ వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి
ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి

అందరికీ అందుబాటులో ఇసుక... పారదర్శక విధానంలో ప్రభుత్వం నిర్దేశించిన ధరకే నాణ్యమైన ఇసుక...

పల్నాడు జిల్లాలో నియోజకవర్గాల వారీగా రీజనబుల్ రవాణా ఛార్జీలతో కలిపి టన్నుకు ప్రభుత్వం నిర్దేశించిన ఇసుక ధరల వివరాలు ప్రక్కన ప్రకటిస్తున్నాం. జిల్లాలో ఇంతకన్నా ఎక్కువ ధరకు ఎవరైనా మీమీ నియోజకవర్గాల్లో అమ్మితే SEB ఫోన్ నెంబర్ - 94906 19395 కు ఫిర్యాదు చేయండి.. ఎవరైనా ఇంతకన్నా ఎక్కువ ధరకు అమ్మితే 2 లక్షల వరకు జరిమానా, 2 ఏళ్ల జైలు శిక్ష.. రెండూ విధిస్తారు.
అన్ని రీచ్‌ల వద్ద ఇసుక గరిష్ట అమ్మకపు ధర టన్నుకు రూ. 475/- మాత్రమే...

నియోజకవర్గం పేరు	టన్ను ఇసుక ధర	నియోజకవర్గం పేరు	టన్ను ఇసుక ధర
పెదకూరపాడు	రూ. 565/-	నరసరావుపేట	రూ. 735/-
గురజాల	రూ. 920/-	వినుకొండ	రూ. 1,075/-
మాచెర్ల	రూ. 1,095/-	సత్తెనపల్లి	రూ. 950/-
చిలకలూరిపేట	రూ. 980/-		

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, గనులు మరియు భూగర్భ శాఖ

- ★ రాష్ట్రవ్యాప్తంగా ఇసుక మరింత తక్కువ ధరకు అందేలా అన్ని ఓపెన్ రీచ్‌లు అందుబాటులోకి వచ్చాయి..
- ★ ఇసుక బ్లాక్ మార్కెటింగ్, ట్రాన్స్ పోర్టర్ల సిండికేట్ లకు చెక్ పెడుతూ ఆన్ లైన్‌లో, ఆఫ్ లైన్ తో పాటు గ్రామ/వార్డు సచివాలయాల ద్వారా ఇసుక బుకింగ్ మరియు డోర్ డెలివరీ సదుపాయం..
- ★ www.andhrasand.com ద్వారా ఇసుక ఆన్‌లైన్ లో బుక్ చేసుకునే సదుపాయం కల్పించిన JPVL సంస్థ..
- ★ అందరికీ అందుబాటు ధరలో నాణ్యమైన ఇసుక పారదర్శకంగా అందించడమే ప్రభుత్వ లక్ష్యం..

ఫిర్యాదుల కోసం టోల్‌ఫ్రీ నెంబర్ 14500
వినియోగదారుల కోసం హెల్ప్ లైన్ నెంబర్ 97000 09944

శ్రీ పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, విద్యుత్, అటవీ పర్యావరణం, సైన్స్ & టెక్నాలజీ, గనులు, భూగర్భ వనరుల శాఖామాత్యులు

న్యూస్‌రీల్

ఉగాది నాటికి నిర్మాణాలు పూర్తిచేయాలి

బాపట్ల జిల్లా కలెక్టర్ విజయకృష్ణన్



అద్దంకిరూరల్: ఉగాది పండగ నాటికి జగనన్న లేఅవుట్లలోని గృహ నిర్మాణాలు పూర్తి చేయాలని బాపట్ల కలెక్టర్ కె విజయకృష్ణన్ అన్నారు. మండలంలోని గోపాలపురం గ్రామంలోని జగనన్న అవుట్లను కలెక్టర్ శనివారం పరిశీలించారు. లబ్ధిదారులతో మాట్లాడుతూ ప్రభుత్వం ఒక్కో ఇంటి నిర్మాణానికి ముందుగా రూ. 35 వేలు అందజేస్తుందని, లబ్ధిదారులు వినియోగించుకోవాలన్నారు. జగనన్న కాలనీలో మౌలిక వసతుల ఏర్పాటు ప్రభుత్వం ఏర్పాటు చేస్తుందన్నారు. ఉద్యోగులు లబ్ధిదారులకు నిర్మాణాలు చేపట్టేలా అవగాహన కల్పించాలన్నారు. లక్ష్యాలు పూర్తిచేయటానికి అధికారులు చిత్తశుద్ధితో పనిచేయాలని సూచించారు. కార్యక్రమంలో రాష్ట్ర శాప్ నెట్ చైర్మన్, నియోజకవర్గ వైఎస్సార్ సీపీ ఇన్‌చార్జి బీ కృష్ణచైతన్య, అధికారులు పాల్గొన్నారు.

జెడ్పీ పాఠశాలల్లో ఆర్జేడీ తనిఖీలు

14మంది ఉపాధ్యాయులకు చార్జి మెమోలు



ఫిరంగిపురం: మండలంలోని నుదురుపాడు జిల్లా పరిషత్ హైస్కూల్, ఎంపీయూపీ, అల్లం వారిపాలెంలోని జిల్లా పరిషత్ పాఠశాలలను ఆర్జేడీ వై.సుబ్బారావు, డీఈఓ పి.శైలజలు శనివారం ఆకస్మిక తనిఖీచేశారు. వర్క్ పుస్తకాలు, పూర్తి అయిన సిలబస్ వివరాలతోపాటు విద్యార్థులకు జగనన్న గోరుముద్ద పంపిణీ, మధ్యాహ్న భోజనం, విద్యార్థులకు ఇచ్చిన ట్యాబ్‌ల వాడకం వంటి పలు అంశాలను వారు పరిశీలించారు. వర్క్‌బుక్‌లో భాగంగా ప్రతి పేజీని పరిశీలించినదీ లేనిది గమనించి ఉపాధ్యాయుల పనితీరుపై అసహనం వ్యక్తంచేశారు. గతంలో ఆయా పాఠశాలల్లో పనిచేసి బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులు సైతం పూర్తిస్థాయిలో సిలబస్ బోధించడంకాని, నోట్‌పుస్తకాలు దిద్దడంకాని, విద్యార్థులచే ట్యాబ్‌లు వాడించడం, వారు వాడటంకాని చేయకపోవడంతో 14మంది ఉపాధ్యాయులకు చార్జి మెమోలు జారీ చేయాలని ఆదేశించారు. నుదురుపాడు, అల్లం వారిపాలెం జిల్లా పరిషత్ పాఠశాలల హెచ్‌ఎంలతో సహా ఐదుగురు స్కూల్ అసిస్టెంట్లు, ఐదుగురు ఎస్జీటీలు, మరో ఇద్దరు ఉపాధ్యాయులు కలిపి 14 మందికి చార్జి మెమోలు జారీ చేస్తున్నట్లు డీఈఓ పి.శైలజ ఆదేశాలిచ్చారు. వారి వెంట ఎంఈఓ సాల్మన్‌రాజు ఉన్నారు.

హోంగార్డు కుటుంబానికి రూ.10లక్షల చెక్కు అందజేత



నగరంపాలెం: గతేడాది జూన్ 16న ప్రత్తిపాడు పీఎస్ పరిధిలో రాత్రి విధులు నిర్వహిస్తున్న హోంగార్డు ఎం.కల్యాణ్ లారీ ప్రమాదంలో మృతి చెందాడు. ఈ క్రమంలో డీజీపీ ప్రధాన కార్యాలయం నుంచి అతడి కుటుంబానికి రూ.10 లక్షల బీమా మంజూరు అయింది. చెక్కుని కల్యాణ్ భార్య జ్యోత్స్నకు శనివారం జిల్లా పోలీస్ కార్యాలయ ఆవరణలో ఎస్పీ కె.ఆరిఫ్ హఫీజ్ అందించారు. కార్యక్రమంలో జిల్లా హోంగార్డు యూనిట్ ఆర్‌ఐ రమేష్ కృష్ణన్ పాల్గొన్నారు.

కమనీయం.. స్వామివారి కల్యాణం



స్వామివారికి మొక్కులు చెల్లిస్తున్న రాష్ట్ర మంత్రి అంబటి, జెడ్పీ చైర్‌పర్సన్ కత్తెర హెనీక్రిస్టినా

రాజుపాలెం: దేవరంపాడు కొండపై మత్స్య రూపంలో వెలసిన వేంకటేశ్వరుడి తిరునాళ్ల వైభవంగా జరిగింది. స్వామివారి కల్యాణ మహోత్సవాన్ని వేద పండితులు వేదమంత్రోచ్చారణల నడుమ కనుల పండువగా నిర్వహించారు. సమీప ప్రాంతాల నుంచే గాక, సుదూర ప్రాంతాల నుంచి వేలాది మంది భక్తులు దేవరంపాడు కొండకు విచ్చేసి స్వామి వారి దర్శనం చేసుకొని మొక్కులు తీర్చుకున్నారు. కల్యాణం అనంతరం స్వామివారిని పల్లకిలో ఊరేగించారు.

ప్రముఖులు రాక...

దేవరంపాడు మత్స్య రూపంలో వెలసిన వేంకటేశ్వరస్వామి కల్యాణ మహోత్సవానికి ప్రముఖులు హాజరయ్యారు. రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి అంబటి రాంబాబు, గుంటూరు జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ కత్తెర హెనీ క్రిస్టినా, తాడిశెట్టి మురళి స్వామివారికి పట్టు వస్త్రాలను, తలంబ్రాలను తీసుకురాగా వేద పండితులు పూర్ణకుంభంతో మంత్రోచ్చారణ, మంగళ వాయిద్యాలతో కల్యాణ వేదిక వద్దకు తీసుకొని వెళ్లారు. అనంతరం స్వామి వారికి పట్టు వస్త్రాలు, తలంబ్రాలను సమర్పించారు. వేంకటేశ్వరస్వామికి నరసరావుపేట ఎమ్మెల్యే గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి, మాజీ ఎంపీపీ బాసు లింగారెడ్డి, మండల అభివృద్ధి కమిటీ చైర్మన్ మర్రి సుబ్బారెడ్డి, సత్తెనపల్లి మున్సిపల్ చైర్‌పర్సన్ చల్లంచర్ల లక్ష్మీతులసీ సాంబశివరావులు మొక్కులు తీర్చుకున్నారు. పార్టీ మండల కన్వీనర్ వేపూరి శ్రీనివాసరావు, దేవస్థాన కమిటీ చైర్మన్ అంబటి బ్రహ్మయ్య, జెడ్పీటీసీ దొంతిరెడ్డి సునీతా శ్రీనివాసరెడ్డి, సర్పంచి పత్తిపాటి దీనమ్మ కోటేశ్వర రావు తదితరులు ఉన్నారు.

అక్రమ మైనింగ్‌పై చర్యలు తీసుకోండి

అధికారులను ఆదేశించిన జిల్లా కలెక్టర్



విద్యార్థులతో కలెక్టర్ ఎల్.శివశంకర్

నరసరావుపేట: పల్నాడు జిల్లాలో జరుగుతున్న అక్రమ మైనింగ్ కార్యకలాపాలను తక్షణం అడ్డుకొని అందుకు కారణమైన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఎల్.శివశంకర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. శనివారం కలెక్టరేట్‌లోని ఎస్.ఆర్.శంకరన్ వీడియో కాన్ఫరెన్స్ హాలులో భూగర్భ గనులు, అటవీ శాఖల అధికారులు, ఆర్డీఓ, తహసీల్దార్లతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ప్రధానంగా అక్రమ మట్టి తవ్వకాలు, మైనింగ్ కార్యకలాపాలపై చేసిన తనిఖీలు, తీసుకొన్న చర్యలను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. జిల్లాలో ఇప్పటివరకు సుమారు 750 అక్రమ మైనింగ్ కేసుల్లో రూ.8కోట్ల అపరాధ రుసుము వసూలు చేసినట్లు అధికారులు తెలిపారు. మైనింగ్ ప్రాంతాలు, కొండలు, అటవీ ప్రాంతాలు ఎక్కువ ఉన్నాయని అటువంటి ప్రాంతాల్లో అక్రమ మైనింగ్ నిర్వహణకు ఎక్కువ అవకాశాలు ఉన్నాయని, వాటిని పరిరక్షిస్తూ ప్రభుత్వ ఆదాయ వనరులను కాపాడుకునేలా సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. ప్రధానంగా చెక్‌పోస్టుల సంఖ్య పెంచాలన్నారు. విజయలక్ష్మి టౌన్‌షిప్ ప్రభుత్వానికి రూ.3 కోట్ల సీనరేజ్ బకాయిలు ఉందని వారిపై చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు.

ఊరికి, పాఠశాలకు పేరు ప్రతిష్టలు తీసుకురావాలి

విద్యార్థులు చదువుతున్న పాఠశాలకు, పుట్టిన ఊరికి గొప్ప పేరు, కీర్తి ప్రతిష్టలు తీసుకురావాలని పల్నాడు జిల్లా కలెక్టర్ ఎల్.శివశంకర్ సూచించారు. సమాజ ప్రగతి కోసం విద్యకు ప్రభుత్వం అందిస్తున్న ప్రాధాన్యాన్ని ఉపయోగించుకుంటూ లక్ష్యాలను ఏర్పాటు చేసుకొని ఉన్నత స్థానాలకు చేరి సామాజికసేవ చేయాలన్నారు. శనివారం సాయంత్రం కలెక్టరేట్‌లోని ఎస్.ఆర్.శంకరన్ వీడియో కాన్ఫరెన్స్ హాలులో ఏ డే విత్ కలెక్టర్ కార్యక్రమంలో భాగంగా గురజాల నియోజకవర్గ పరిధిలో 9, 10 తరగతుల విద్యార్థులతో సమావేశమయ్యారు. విద్యార్థులలో ఇద్దరు టీచర్లుగా, తొమ్మిది మంది డాక్టర్లుగా, 13 మంది సాఫ్ట్‌వేర్ ఇంజినీర్లుగా, ఇద్దరు సివిల్ ఇంజినీర్లుగా, ఏడుగురు ఐపీఎస్‌లుగా, 15 మంది ఐఏఎస్‌లుగా, రాజకీయాల్లో ఇద్దరు, వ్యాపారం చేస్తామని ఒకరు, ప్రొఫెసర్‌గా ఒకరు, సీఏలుగా ఇద్దరు, ఆర్మీ జవాన్‌లుగా ఇద్దరు, ఆర్మీ ఆఫీసర్‌గా ఒకరు, ఇద్దరు వ్యవసాయం, ఆర్టిస్ట్‌గా ఒక్కరు, ఆర్కిటెక్చరుగా ఒక్కరు స్థిరపడతామని పేర్కొన్నారు. ఐఏఎస్‌గా ఎదగడానికి తాను పడిన కష్టాన్ని, ఉన్నత చదువులు చదవడానికి గల కారణాలను కలెక్టర్ వివరించారు. లక్ష్యాలను చేరుకోవాలంటే అన్ని విషయాలపై పట్టు సాధించాలని సూచించారు. ఉన్నత చదువులపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ (పి.పి.టి) ద్వారా చూపించారు. మెదడుకు పదును పెట్టేలా సృజనాత్మకత పెంపొందించేలా విద్యార్థులను కొన్ని ప్రశ్నలు అడిగి చక్కని జవాబులు చెప్పిన వారికి బహుమతులు అందజేశారు. ప్రభుత్వ గురుకుల, ఉన్నత పాఠశాలు, వసతి గృహాలు, గిరిజన సంక్షేమశాఖ ప్రభుత్వ పాఠశాలల నుంచి పాల్గొన్నారు.

నరసరావుపేటను ఏ-1 గ్రేడ్ మున్సిపాల్టీగా చేద్దాం



బరంపేటలోని డ్రెయిన్‌పై పారిశుధ్య నిర్వహణను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి


నరసరావుపేట: పారిశుద్ధ్య నిర్వహణలో ఏ-1 గ్రేడ్ మున్సిపాల్టీగా నరసరావుపేటను చేద్దామని ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి అధికారులకు సూచించారు. శనివారం ఉదయం మున్సిపల్ అధికారులతో కలిసి పట్టణంలో మోటార్ సైకిల్‌పై తిరుగుతూ పారిశుద్ధ్య పరిస్థితులను ఆకస్మికంగా తనిఖీ చేశారు. పెద్దచెరువు నుంచి బరంపేట వరకు నాలుగు వార్డుల్లో పర్యటించారు. పలు ముఖ్యమైన ప్రదేశాల్లో కూడళ్ల వద్ద ఏర్పాటుచేసిన చెత్త కుండీలను పరిశీలించి ప్రజలకు ఇబ్బంది లేకుండా ఎప్పటికప్పుడు శుభ్రం చేయాలని కోరారు. 27వ వార్డులోని కందుకూరి వీరేశలింగం మున్సిపల్ స్కూలులో మరుగుదొడ్లు, తాగునీటి సౌకర్యాలు పరిశీలించారు. నాడు-నేడులో భాగంగా అభివృద్ధి జరిగిన స్కూల్‌ని పరిశీలించారు. 31వ వార్డులో కత్తవ డ్రెయిన్‌పైనున్న బ్రిడ్జిని పరిశీలించి కాలువలో పెరిగిన పిచ్చిచెట్లు, చెత్తతొలగించాలన్నారు. కమిషనర్ డి.శ్రీనివాసరావు అధికారులు పాల్గొన్నారు.

ఆరోగ్యంపైనే.. ఆమె మమ'కారం'

- సేంద్రియ ఆహార ఉత్పత్తులతో పచ్చళ్లు, కారప్పొడులు
- నోరూరించే వెజ్/నాన్‌వెజ్ పచ్చళ్లు సిద్ధం
- సాధారణ గృహిణి భీమిరెడ్డి అనసూయ వినూత్న ప్రయత్నం
- రెండున్నర ఎకరాల పొలంలో సొంతంగా పంటల సాగు..
- వెబ్‌సైట్ ద్వారా మార్కెటింగ్, దేశ, విదేశాలకు ఎగుమతులు

ప్రజల ఆరోగ్యానికే ఆమె ప్రాధాన్యం. గృహిణిగా పచ్చళ్లు.. కారాల్లోనే భారతీయ ఆరోగ్యం ఉంటుందనేది నమ్మిన సిద్ధాంతం. వాటిని తన సేంద్రియ మమ'కారం' కలిపి తెలుగింటి భోజనానికి అందించాలనే అనసూయ ప్రయత్నం విజయవంతమైంది. ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకుని ప్రభుత్వాలు విస్తృత అవగాహన కలిగిస్తున్న ప్రకృతి వ్యవసాయాన్ని అందిపుచ్చుకొని పచ్చళ్లను, కారప్పొడులను 'భీమా స్పైసెస్' పేరుతో విదేశాలకు కూడా ఎగుమతి చేస్తున్నారు. పంట పొలం నుంచే తన ఉత్పత్తులను తానే ప్రమోట్ చేసుకుంటూ.. ఉభయతారక వ్యాపారాన్ని మరింత విస్తరిస్తానంటున్న నూతక్కికి చెందిన భీమిరెడ్డి అనసూయ విజయ కథనం. ఈ నెల 8న అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని పలువురు మహిళలకు స్ఫూర్తి మంతం కావాలని కాంక్షిస్తూ..

– తెనాలి





యూనిట్ వ్యవసాయ క్షేత్రం

కొల్లిపర మండల గ్రామం తూములూరు గ్రామానికి చెందిన భీమిరెడ్డి అనసూయ చదివింది పదో తరగతి. పెళ్లి చేసుకుంది మంగళగిరి మండలం నూతక్కి గ్రామానికి చెందిన హరిమోహన్‌రెడ్డిని. భర్తకి తోడుగా.. సాధారణ గృహిణిగా సాగిపోతున్న ఆమెలో ఇంకేదో సాధించాలన్న తపన మొదలైంది. ప్రజల్లో పెరుగుతున్న ఆరోగ్య స్పృహ గమనించింది. తనకు తెలిసిన..పచ్చళ్లు, కారాల యూనిట్‌ను భీమా స్పైసెస్ పేరుతో నూతక్కిలో ప్రారంభించింది. అదీ తన సొంత వ్యవసాయ క్షేత్రంలో...

సాధారణంగా అందరిలాగే ఎక్కువ రోజులు నిల్వ ఉండేందుకు, రుచికి రసాయనాలతో సాగు చేసిన పంట ఉత్పత్తులతో పచ్చళ్ల తయారు చేసుంటే భీమా స్పైసెస్‌కు పెద్దగా గుర్తింపు ఉండేంది కాదు. సేంద్రి ఉత్పత్తులతో పచ్చళ్ల, కారాల తయారీ కాన్సెప్ట్ అందరికీ నచ్చిఇంది. రెండున్నర ఎకరాల పొలంలో ఉల్లి, పుదీనా, కొత్తిమీర, కాకర, నిమ్మ, బత్తాయి, కరివేపాకు, టొమాటో, గోంగూర, కాకర వంటి పంటలను ఆమె స్వయంగా పండిస్తుంది. సొంతంగా చేసుకున్న సేంద్రియ ఎరువులను అందుకు వాడుతున్నారు. మధ్యప్రదేశ్ నుంచి ధనియాలు, కేరళ నుంచి యాలకులు, లవంగాలు, దాల్చిన చెక్క తీసుకొస్తారు. సత్తెనపల్లి దగ్గర గుడిపూడిలో ఎకరం విస్తీర్ణంలో రసాయన రహితంగా మిర్చి అందుబాటులోకి వచ్చింది. స్వచ్ఛమైన చెక్కగానుగ నూనె తీసేందుకు కోల్డ్ కంప్రెస్డ్ మిషనరీని, సంప్రదాయ రీతిలో కారం దంచేందుకు రోకళ్ల మిషను, తిరగలిని సమకూర్చుకున్నారు.



రోకళ్ల మిషనుతో మిరప దంపుడు

అత్తమ్మ సహకారంతో..

పాకశాస్త్రంలో ప్రావీణురాలైన అత్త సామ్రాజ్యం సహకారంతో అనసూయ పచ్చళ్ల, కారాల తయారీలో నైపుణ్యం సాధించారు. కొత్తిమీర, పుదీనా, నిమ్మ, ఉసిరి, పండుమిర్చి, టమాటో అల్లం, గోంగూర పచ్చళ్ల తయారీ నేర్చుకుంది. ఇక కారాల విషయానికొస్తే కారం, కూరకారం, గొడ్డుకారం, నల్ల కారం, శనగపప్పు కారం, కరివేపాకు కారం, నువ్వుల కారం, మునగాకు కారం, కాకరకాయం కారం అందిస్తున్నారు. చికెన్ బోన్/ బోన్‌లెస్, చికెన్ గోంగూర, మటన్ బోన్‌లెస్, ప్రాన్స్, ప్రాన్స్ గోంగూర పచ్చళ్లలో ప్రావీణ్యత సాధించారు అనసూయ.

విదేశాలకు ఎగుమతి...



ఎగుమతికి సిద్ధంగా పచ్చళ్లు, కారాలు

మార్కెటింగ్ కోసం ఎవరిపైనా ఆధారపడకుండా భీమా స్పైసెస్.ఇన్ పేరుతో వెబ్‌సైట్‌ను ప్రారంభించారు అనసూయ. వాట్సాప్ గ్రూపులు, ఈ-మెయిల్స్‌లో ప్రమోట్ చేశారు. ఆశించిన ఫలితాన్ని సాధించారు. ఇప్పుడు పంటపొలంలోని యూనిట్ నుంచి పచ్చళ్లు, కారాలు పొరుగు రాష్ట్రాలైన కేరళ, హైదరాబాద్‌కే కాకుండా అమెరికా, ఆస్ట్రేలియా, కెనడా, ఇంగ్లండ్ దేశాలకు ఎగుమతి చేస్తున్నట్లు అనసూయ చెప్పారు. ప్రస్తుతానికైతే ఎలాంటి మధ్యవర్తులు, దుకాణాలతో పనిలేకుండా ఆర్డరిచ్చిన కస్టమర్లతో పచ్చళ్లు అందిస్తున్నారు. మంచి ఆహార ఉత్పత్తులు ఇస్తున్నామన్న సంతృప్తితో పాటు చేసిన శ్రమకు ఆర్థిక ప్రయోజనం లభిస్తోందని ఆమె సంతోషం వ్యక్తం చేస్తున్నారు. మరికొంత భూమిని సేకరించి త్వరలోనే వ్యాపారాన్ని విస్తరిస్తానని అనసూయ ధీమా వ్యక్తం చేస్తున్నారు.

రోడ్డు ప్రమాదంలో అత్త, మేనల్లుడు మృతి





నాగినేని రాజ్యమ్మ, నాగినేని సురేష్‌బాబు మృతదేహాలు

సత్తెనపల్లి: రోడ్డు ప్రమాదంలో అత్త, మేనల్లుడు మృతి చెందిన సంఘటన సత్తెనపల్లి మండలం నందిగామ అడ్డరోడ్డు సమీపంలో శనివారం జరిగింది. వివరాలు ఇలా ఉన్నాయి. పట్టణంలోని వెంగళరెడ్డినగర్‌కు చెందిన నాగినేని రాజ్యమ్మ(52) సత్తెనపల్లి మండలం కొమెరపూడి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో స్కూల్ అసిస్టెంట్ పనిచేస్తుంది. రోజు మాదిరిగానే తన సోదరుడు కుమారుడైన నాగినేని సురేష్‌బాబు (35) కారులో కొమెరపూడి వెళుతుంది. కారు నందిగామ రోడ్డు వద్దకు వెళ్లగానే గుంటూరు వైపు నుంచి వేగంగా వస్తున్న లారీ ఢీ కొట్టింది. కారు నుజ్జు నుజ్జు కాగా రాజ్యమ్మ, సురేష్‌బాబు అక్కడికక్కడే మృతి చెందారు. సురేష్‌బాబు పాస్టర్‌గా పని చేస్తున్నాడు. ఆయనకు భార్య యమునా, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. యమునా ప్రస్తుతం గర్భిణీ. రోడ్డు ప్రమాదంలో ఇరువురు మృతి చెందడంతో రెండు కుటుంబాల్లో విషాదం నెలకొంది. సంఘటనా స్థలాన్ని సత్తెనపల్లి రూరల్ ఎస్‌ఐ ఆవుల బాలకృష్ణ, సిబ్బంది సందర్శించి మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం ఏరియా వైద్యశాలకు తరలించారు. మృతురాలి సోదరుడు నాగినేని రమేష్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. ఉపాధ్యాయురాలు రాజ్యమ్మ రోడ్డు ప్రమాదంలో మృతి చెందడంతో కొమెరపూడి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు సంతాప సూచకగా రెండు నిమిషాలు మౌనం పాటించారు.



సాక్షి సండే క్లాసిఫైడ్స్

EDUCATION

■ 100%పాస్‌గ్యారంటీ : మేలో జరుగు పరీక్షలకు పరీక్షఫీజు చెల్లించుటకు ఆఖరు తేదీ, 6-3-23, డైరెక్టుగా SSC, ఒన్ సెట్టింగ్, ఇంటర్, డిగ్రీ, PG, ఆల్‌డిప్లొమా కోర్సులలో చేరి 100% పాస్ అవ్వండి. Note: SC, ST, BC లకు ఫీజులో 50% రాయితీ. గుంటూరు 8142110230

■ 10th, ఇంటర్(ఒకేసం॥లో), డిగ్రీ(1-3సం॥లో) BA, BCom, BSc, MA, MCom, MBA, MSc (All Groups) పాస్ గ్యారంటీ శిక్షణ, సంప్ర॥శ్రీవెంకటేశ్వర ఇన్‌స్టిట్యూట్, 2/11 బ్రాడీపేట, Gnt 8008145999

COACHING

■ లాంగ్ & షార్ట్ టర్మ్ కోచింగ్ ఫర్ EAPCET 2023, ఇంటర్ (రెగ్యులర్/సప్లిమెంటరీ) ట్యూషన్స్ చెప్పబడును. సంప్ర॥ శ్రీ దివ్య ఇనిస్టిట్యూషన్స్, 2/3, అరండల్‌పేట, గుంటూరు. 73865 51911

REAL ESTATE

■ గుంటూరు, గోరంట్ల (రవితేజ వెంచర్ ప్లాట్స్ ఓనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్) రిజిస్టార్ అయివున్నది. మెంబర్స్‌గాచేరుటకు & ప్లాట్స్ వివరాలు కొరకు 9502163948

■ విజయవాడ & గుంటూరు గోరంట్ల, రెడ్డిపాలెం, కాజా, మంగళగిరి, పెద్దకాకాని మొదలగు గ్రామాలలోని ఇళ్ళు స్థలములు పొలములు ప్లాట్లు & జనచైతన్య ప్లాట్లు అ/కొ. 6281494079

■ గుంటూరు మార్కెట్ సెంటర్ కేవలం 9KM లో ఏటుకూరు పవర్ సబ్ స్టేషన్ ప్రక్కన తక్షణం ఇళ్ళు నిర్మించుకోవచ్చును. 100%వాస్తు, మా గ్రీన్ సిటీలో గజం కేవలం రూ.8499/-మాత్రమే 9948157898

■ గుంటూరు గోరంట్ల లాం పరిసర ప్రాంతాలలోని ఇళ్ళు, స్థలములు, అపార్టుమెంట్లు, జనచైతన్య GPR ఉడా అప్రూవల్ ప్లాట్లు, మీ ప్లాట్లు తెలియపోయిన అ/కొ. సంప్ర: 9441065439

■ గుంటూరు సిటీ, గోరంట్లలోని అంజలి కల్యాణమ్, లాం, చలపతి సొసైటీ, అగతవరప్పాడు, రెడ్డిపాలెం, వెనిగండ్ల, కొత్తబైపాస్, ప్రైవేట్ వెంచర్స్ & జనచైతన్య ప్లాట్స్ అ/కొ. 9492770739

■ గుంటూరు సిటీ, గోరంట్ల, లాం, తాడికొండ రోడ్డు వెనిగండ్ల, రెడ్డిపాలెం, అగతవరప్పాడు, ఇన్నర్ రింగ్ రోడ్డు ఫేస్ 1,2,3 పెదపలకలూరు, నల్లపాడు జనచైతన్య, అభినందన, మధురానగర్, వెంచర్లో స్పాట్ రిజి॥ ప్లాట్స్ అ/కొ సంప్ర॥ రవికుమార్ 9849622257

■ 3600చ॥గ॥ NH-16 ప్రక్కన కొత్తగా కడుతున్న లలితహాస్పిటల్ దగ్గరలో మరియు పాత గుంటూరు సుద్దపల్లిడొంక నందు అతి తక్కువ ధరకే ఇళ్ళ ప్లాటు లభించును. శ్రీ కృష్ణ ఇంజనీర్స్&బిల్డర్స్ 7981382496,8246480109

■ హైదరాబాద్ & గుంటూరు, గోరంట్ల, రెడ్డిపాలెం, కాజా, మంగళగిరి, పెదకాకాని మొదలగు గ్రామాలలోని ఇళ్ళు, స్థలములు, పొలములు, ప్లాట్లు & జనచైతన్య ప్లాట్లు అ/కొ. 93912 89333

■ అర ఎకరం రూ.9,99,999/- మాత్రమే 200 ఎర్రచందనం మొక్కలు+ 12 సంవత్సరాల ఫ్రీ మైంటెనెన్స్ + 100% సెక్యూరిటీ + డ్రిప్ ఇరిగేషన్ + పట్టాదారు పాసు బుక్ మరియు స్పాట్ రిజిస్ట్రేషన్ ఉగాది వరకు మాత్రమే. దర్శి, ప్రకాశం జిల్లా 9396211087

FLAT FOR SALE

■ గుంటూరు కృష్ణనగర్, 3వలైను మె॥రోడ్డుకు దగ్గరలో చైతన్య గోదావరి గ్రామీణ బ్యాంకు వద్ద బ్రూనమ్స్ అపార్ట్‌మెంట్‌లో ఫ్లోర్‌కు ఒక ప్లాట్ మాత్రమే) ప్లాట్ నెం. 501,3 BHK-2000SFT ఫుల్ ఫినిష్డ్ ప్లాట్ అమ్మకం 9966554469

■ 2BHK West Face 1140Sft @ 35 Lakhs Anjali Classics, 1st Lane, Rathagiri Nagar, Palakaluru Road, Guntur. Cont: 8095393575, 9849662231

■ లక్ష్మీనివాసం 2 B/R ఫ్లాట్ 725 Sft, 22 లక్షలు, 825 Sft 26 లక్షలకే అమ్మకానికి కలవు,లిఫ్ట్,జనరేటర్,లాల్‌పురం రోడ్, KVP కాలనీ వెనుక, గుంటూరు 9948327233

■ రెడీ టు ఆక్యుపై : గుజ్జనగుండ్ల డి-మార్ట్ దగ్గర, పలకలూరు రోడ్డు, రత్నగిరినగర్, 3వ లైన్, 2BHK(1180 sft),E/W ఫేసింగ్, ఫుల్‌ఫినిష్డ్ లగ్జరీ ఫ్లాట్స్, అంజనీ మూర్తి ఆర్కేడ్. 9885043899

■ బృందావన్ గార్డెన్స్ 7వ లైను (విజేత ప్రక్కన) మయూర్ గ్రాండ్ అపార్ట్‌మెంట్ నందు గృహ ప్రవేశమునకు సిద్ధంగా ఉన్న 3 BHK (2000 Sft) లగ్జరీఫ్లాట్ అమ్మకం. సంప్ర: 8498445888

■ GNT Udyogangar, 2nd Line E/F, St-Loors(Floor 1 flat) 3 BHK 2500 sft Full Deluxe Flats Lift Car Parking KASU BROTHERS. Con:9704655630

■ 3BHK, East Face, 1260sft, 49 L, Pattabhi Puram - 2nd lane, Guntur for sale - 9866285503

■ పద్మిక నివాస్ : ఇన్నర్ రింగ్ రోడ్డు రైల్వే గేటు దగ్గర అత్యంత నాణ్యతతో గార్డెన్ & వాటర్ ఫౌంటెన్ తో 2BHK ఫుల్ ఫినిష్డ్ లగ్జరీ ఫ్లాట్స్ 38.50L కే అమ్మబడును. ఫోన్: 9848110648, 7093809070

■ N/F NEW 3 BED ROOM / servent room deluxe 2800 sqft NALANADA NAGAR GUNTUR. 9177607060.

■ 3BHK Flat for Sale @ Sri Sai Sannidhi Near Kaza Toll Gate Mangalagiri Opp to Nagarjuna University. Ph: 9491062255.

HOUSE FOR SALE

■ యడ్లపాడు మండలం, జగ్గాపురం గ్రామములోని 288 చ॥గ॥ల స్థలము అందుగల RCC డాబా ఇల్లు ఈ-వేలం ద్వారా అమ్మకమునకు కలదు. ఫోన్ 7386221503

■ బాపట్ల రామకృష్ణాపురం మెయిన్ రోడ్డుపై 176 చ.గజాల్లో 16 గదులు 4 పోర్షన్లు గల 25,000/& అద్దెలు వచ్చు 2 అంతస్థుల తూర్పు ఫేస్ బిల్డింగ్ అమ్మబడును. 94924 33953

■ బాపట్ల రామకృష్ణాపురం మెయిన్ రోడ్డుపై 100 చ.గజాల్లో క్రింద 4 గదులు, 1వ ఫ్లోర్‌లో పెద్ద గదిగల ఉత్తరం ఫేస్ బిల్డింగ్ అమ్మకము. 94924 33953

■ 2 అంతస్తులో ఇల్లు, వెంగళాయ పాలెం, నల్లపాడులో 2BHK (1 వంటగది) అమ్మబడును. 116 గజాలు (bform) సం. 8790027524

LAND FOR SALE

■ రేపల్లె (మం) గుడికాయలంక (గ్రా) నందు 4 ఎకరాల మాగాణి పొలం అమ్మకమునకు కలదు 9908156088

■ రేపల్లె దగ్గరలో ఉన్న అల్లపర్రు గ్రామములో 4 ఎకరాల మాగాణి భూమి అమ్మబడును. Ph: 8341819219, 9948349219.

PLOT FOR SALE

■ గుంటూరు ఆర్టీసీ కాలనీ గాంధీ నగర్ మెయిన్ రోడ్డు ఇళ్ల మధ్యలో 90 చ॥గ॥ స్థలము అమ్మకమునకు కలదు. వెడల్పు 20 పొడవు 40 సంప్ర॥ 9885109036

■ రేపల్లె ఆర్య వైశ్య కళ్యాణ మండపం రోడ్‌లో తూర్పు ఫేసింగ్ గల 160గజాల ఖాళీ స్థలం అమ్మకమునకు కలదు. పడమర వైపు కూడ రోడ్ కలదు. 8919590344/8008288888

■ గుంటూరు,గోరంట్ల హోసన్నామందిరం దగ్గరలో త్వరలో ప్రారంభం కానున్న విల్లా ప్రాజెక్ట్‌లో ఇళ్ళు/ ఇన్వెస్ట్‌మెంట్‌కు అనుకూలమైన ప్లాట్స్ కావలసిన వారు సంప్ర॥ 9502168948

■ చిలకలూరిపేటకు అతిచేరువలో NH-5 అనుకొని గేటెడ్ కమ్యూనిటీ వెంచరు CRDA అప్రూవల్ ప్లాట్స్ కలవు, బ్యాంక్‌లోన్ సౌకర్యం కలదు 6300540963

■ బాపట్ల GBCరోడ్ ప్రక్కన మూర్తినగర్‌ఆనుకోని కమలనగర్‌లో 200చగ॥లు గల ప్లాట్ పడమర ఫేసింగ్ ల్యాండ్ కన్వర్షన్ అయిన ప్లాట్అమ్మకమునకు కలదు 9182749783

■ చిలకలూరిపేట నరసరావుపేట హైవేలో కావూరు లింగంగుంట్ల నందు మెగా DTCP అప్రూవల్ వెంచర్‌లో 500చ.గ.(ఒకే ఒక్క ఆఖరి ప్లాట్) అతి తక్కువ ధరలో కలదు. 9866686034

■ చిలకలూరిపేట, NH-16 బైపాస్ సమీపాన గవర్నమెంట్ అప్రూవ్డ్ ఇంటి స్థలాలు, 100 గజాలు రూ.4,20,000/- కానీ 200 గజాలు 7లక్షలకే. స్పాట్ రిజిస్ట్రేషన్, T & C వర్తిస్తాయి. 8341183101

■ గుంటూరు జిల్లా, తాడికొండ గ్రామములోని MRO ఆఫీస్ దగ్గర 3557.4 చ॥గ॥ల స్థలము SBI ఈ-వేలం ద్వారా అమ్మకమునకు కలదు. ఫోన్ 6303031167

■ గుంటూరు సమీప వెంగళాయపాలెం మెయిన్ రోడ్డుకు అర కిలోమీటర్ దూరంలో అభినందనరోడ్ దగ్గరలో 504 చ॥గ॥ స్థలం అమ్మబడును. సంప్ర: 9052365959

■ గుంటూరు కార్పోరేషన్‌లోని గోరంట్ల నందు బొడ్డురాయి సెంటర్ దగ్గర ఇళ్ళమధ్యలో 590 చ॥గ॥ స్థలం మొత్తంగాని, విడివిడిగా గాని అమ్మబడును 9701956585

■ అర్తంకి-ముండ్లమూరు రెసిడెన్షియల్ జోన్ కాండిల్ ప్లానిటేషన్, 22 సెంట్లు 8.8L వ్యాల్యుఅడిషన్ రేటు 12సం॥ తరువాత రూ.1,05,60,000 /- ఇది ల్యాండ్ రేటు. సంప్ర॥ 8341183101

■ గుంటూరు జిల్లా, పెదకాకాని శివాలయం ఎదురు వీధి, ఇళ్ళ మధ్యలో 7 సెంట్లు నివేశన స్థలము అమ్మకం సెంటు 9 లక్షలు మరియు 83 సెంట్లు వ్యవసాయ భూమి 50 లక్షలు 98666 98148

■ చ॥గ॥ 3,600లకే విజయవాడకు 25 కి.మీ. వెల్లటూరులో 40, 33 అ॥ రోడ్లతో 100, 150, 200 చ.గజాలు ప్లాట్లు ఎర్రచందనం మొక్కలతో అమ్మకం. స్పాట్ రిజిస్ట్రేషన్. 81435 99969

OLD BUILDING

■ పాతబిల్డింగ్‌లు, పెంకుటిల్లు, రేకుల షెడ్‌లు పగుల గొట్టబడును. పాత కలప, దర్వాజాలు, కిటికీలు, పాత ఐరన్ కొనబడును. సంప్ర॥ 9703290782, 9700442419

TOLET

■ గుంటూరు బ్రాడీపేట 4/10వలైను శ్రీ సాయి నిలయం 2వఫ్లోర్, ఫ్లాట్ నెం.6, 2BHK ఫ్లాట్ అన్ని వసతులతో అద్దెకు కలదు. అద్దె:8000, ఫ్యామిలీలకు మాత్రమే 9618150279

■ సత్తెనపల్లి పట్టణం, గోళ్ళమూడివారివీధి, వెంకటరత్నం హాస్పిటల్ ప్రక్కన ఫస్ట్ ఫ్లోర్, సెకండ్ ఫ్లోర్ అద్దెకు ఇవ్వబడును. సెల్లార్ పార్కింగ్, లిఫ్ట్ సౌకర్యం కలదు. 9966869849, 9441294381

■ గుంటూరు JKC కాలేజ్‌రోడ్ అడవి తక్కెళ్ళపాడు నందు ఇండిపెండెంట్ హౌస్ 2BHK అన్ని సౌకర్యాలు విశాలమైన స్థలం కల్గిన ఇల్లు అద్దెకు కలదు 9422672748

TOLET COMMERCIAL

■ Commercial Building for Lease Ground Floor 1400Sft, Beside Gangamma Temple, Main Road, Piduguralla Suitable for Hospitals, Offices, Banks etc., 9440185589

■ గుంటూరు వసంతరాయపురం 4వలైన్ నందు గల 12,000 చ॥అ॥ల 4 అంతస్థుల మార్క్స్ స్కూల్ నడచినా భవంతి, స్కూల్, హాస్టల్స్, హాస్పిటల్స్, కంపెనీ గోడౌన్స్ అద్దెకు ఇవ్వబడును. ఫోన్ : 9291384838

■ గుంటూరు టౌన్‌మంచి సెంటర్‌లో అద్దెకు 3షాపులు కలవు.2షాపులో తీసుకొన్న వారికి 500/- తగ్గించబడును. అద్దె : 3500/- వసంతరాయపురం 9703853423

■ For Commercial Space at Guntur, Arundelpet, 11/1 Lane (1st Floor) Approx. 1800 Sqft. for Banks/Offices/Financial Institutions. Cont: 9490187249, 9440668439

■ గుంటూరు, బృందావన్ గార్డెన్స్ మెయిన్‌రోడ్, కోస్టల్ బ్యాంక్ పైన 2వ ఫ్లోర్ 2200 అ॥ కమర్షియల్ స్పేస్ అద్దెకు కలదు. ఫోన్ : 98490 94439

FOR RENT

■ షాపులు, షోరూములకు అద్దెకు ఇవ్వబడును. తూర్పు ఫేసింగ్, ఫ్లోరింగ్, సీలింగ్, ఫ్యాన్స్ అన్ని వసతులతో కలదు. అరండల్‌పేట, 13వలైను, 2వ అడ్డరోడ్డు, గుంటూరు. 8484010865

SERVICES

ASTROLOGY

■ విద్యా, వివాహం, సంతానం, ఉద్యోగం, వ్యాపారం, రాజకీయం, ఫోన్లోనే చెప్పబడును. Ph: 9502274956

BOREWELLS

■ విజయ బోర్‌వెల్స్ : 4-1/2, 6-1/2, 7"&8" అంగుళం బోర్లు & క్లీనింగ్ సరసమైన ధరలకు వేయబడును. సంప్ర॥ హరిహరమహల్ ఎదురుగా, LVR క్లబ్‌ప్రక్కన,గుంటూరు.9866222717, 9848183887

BUSINESS OFFER

■ పర్మినెంట్ బిజినెస్ వన్‌టైమ్ పెట్టుబడిలోనే లైఫ్ టైమ్ మాస్టర్ ఫ్రాంచైజీ లీడింగ్ మల్టీ బిజినెస్ లైవ్ సపోర్టు+ట్రైనింగ్+మంచి భవిష్యత్తు + ఆదాయం +15 సం॥ల అనుభవం. ఫోన్ : 9908743808

■ స్త్రీ/పు, చిన్నపెట్టుబడితో మీ ఆఫీసు /ఇంటివద్దే బిజినెస్ పాయింట్/ కుటీర పరిశ్రమల ద్వారా ప్రతినెల ఫిక్స్‌డ్ జీతం+ ప్రాఫిట్ షేరింగ్ పొందండి! Ph: 8125560879/ 7013544075

GOLD FINANCE

■ బంగారం బ్యాంకులలో/ఏ ఇతర ప్రైవేటు సంస్థలలో తాకట్టులో ఉన్నవి విడిపించి ఈ రోజు మార్కెట్ ధర ప్రకారం కొనబడును. (స్పాట్ క్యాష్) 100% జెన్యూన్. 76508 91999

PEST CONTROL

■ చెదపురుగులు, బొద్దింకల నివారణ. 5 సం॥ గ్యారంటీ ANISO 9001-2015 సర్టిఫైడ్ కంపెనీ లాన్సర్ పెస్ట్ కంట్రోల్, పట్నంబజార్, గుంటూరు. ఫోన్ 8978672824, 9848131213

VAASTU

■ గౌరు తిరుపతిరెడ్డి గౌరువాస్తు M.మునెయ్య వాస్తు విజ్ఞానశాస్త్ర, పూర్తివాస్తు కొరకు సంప్రదించండి. ఆంధ్ర/ తెలంగాణా ఎక్కడికైనా రాగలము. 100% గ్యారంటీ. సంప్ర: 9640964570, 9177034145

వధువు కావలెను

■ Mala, 27 సం॥ H - 5'9" Fair, Bank Asst.Manager వరుడుకు తగిన వధువు కావలెను. జాబ్ చేసే వధువుకు ప్రాధాన్యత. నో బ్రోకర్స్ 9493650612, 8332925939

HEALTH CARE

■ నరసరావుపేట ప్రకాష్‌నగర్‌లోని శ్రీ దత్తా సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ నందు రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు వారి కుటుంబ సభ్యులకు మరియు పదవీ విరమణ చేసిన రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు EHS ద్వారా పూర్తి ఉచిత వైద్యం అందించబడును. వివరములకు సం॥ 9494413157

TOURS & TRAVELS

■ చార్‌ధామ్‌యాత్ర 12-6-23, 3టైర్ ఏసి రైలు, 16రో॥ టికెట్ ఒక్కింటికి 32వేలు, అమరనాథ్ యాత్ర 28-6-23, 16రో॥ టికెట్ ఒక్కింటికి 30వేలు. ST ట్రావెల్స్. 9885853240

WANTED

■ సెక్యూరిటీ గార్డ్స్ గుంటూరు ఆటోనగర్ మరియు పుల్లడిగుంట నందు 12గం॥ డ్యూటీ చేయుటకు కావలెను. మంచి జీతం కలదు. సంప్ర॥ 9080330666

■ Wanted Qualified, Experienced Full Time Teachers for Classes KG to 2nd Mother Teachers, 3rd to 10th All Subject Teachers & Office Staff for CBSE School, Near by Mangalagiri. 8367685698/ 98645-275245, office1.vvnutk@gmail.com

■ Wanted PRO for Education Institution. Sri Varhdani Jr College, 2/6, Brodipet, Guntur. Ph: 0863-2246006/9440214612

■ తెనాలిలో ప్యాకింగ్ వర్క్ చేయుటకు 35సంవత్సరలోపు వయస్సు గల మహిళలు కావలెను. సంప్రదించండి. 9441283825 / 9392386857

■ అతితక్కువ పెట్టుబడితో కంపెనీ నుండి పంపించే పాత రికార్డ్స్ చూసి కొత్తరికార్డ్స్ వ్రాసి నందుకు వారంవారం అధిక ఆదాయం పొందండి. వివరాలకు ఫోన్ చేయండి. 7780899506

■ షోరూమ్‌లో పనిచేయుటకు స్టాఫ్ కావలెను. జీతం: 15,000/- అర్హత ఇంటర్ పాస్, వయస్సు : 28సం॥పైన సంప్ర॥ చిన్నారిలోకం షోరూమ్, గుంటూరు. 8688625816, 7893469484

■ గుంటూరు బృందావన్ గార్డెన్స్ నందు గల ప్రముఖ బ్యూటీ క్లినిక్ నందు పనిచేయుటకు బ్యూటీషియన్ వర్క్ నందు అనుభవం గల లేడీ అసిస్టెంట్స్ కావలెను. సంప్ర॥ 7989605955

■ ప్రముఖ రియల్‌ఎస్టేట్ ఆఫీస్ గుంటూరు సిటీ లో పనిచేయుటకు కంప్యూటర్ నాలెడ్జ్ గల (M.S. Office) టెలికాలర్స్ M/F కావలెను. అర్హత: ఇంటర్/డిగ్రీ, జీతం: 8500-10,000 సంప్ర॥ 9849622257

■ హోటల్ కుంభకర్ణ కొరిటిపాడు నందు పని చేయుటకు రూమ్స్ క్లీన్ చేయుటకు బాయ్స్-2 (12గంటలు డ్యూటీ) కావలెను. జీతం: 10,000/- సంప్ర॥ 9885109440

■ గుంటూరు, హౌసింగ్‌బోర్డ్, మామిడి కళ్యాణ మండపంలో వాచ్‌మెన్‌గా(దంపతివారు) కావలెను. వయస్సు: 40-50సం॥ & అనుభవం గల కార్ డ్రైవర్ కావలెను. వయస్సు 30-40సం॥. 9441435555

■ రెస్టారెంట్‌లో పనిచేయుటకు ఆసక్తి గల యువతీ యువకులు కావలెను. గుంటూరు & తెనాలి. వ:18-35 సం॥ సంప్ర॥ 9848877059

■ GNT కొత్తపేటలోని Mom's రిహాబ్ సొల్యూషన్స్ నందు పనిచేయుటకు రిసెపనిస్ట్M/F, & B.Ed అర్హతగల టీచర్ (F)కావలెను.ఆకర్షణీయమైనజీతం 9700836644

■ గుంటూరు బృందావన్‌గార్డెన్స్‌లో గల సంస్థ నందు పనిచేయుటకు రిసెపనిస్ట్, సూపర్‌వైజర్ కావలెను(లేడీస్ మాత్రమే)T:9:30AM-8:30PM జీ.8000.అ:ఇంటర్ ఆపైన 8848560445

■ మడల మంచాల లాడ్జి నందు పేర్లు వ్రాయుటకు 10th పాస్/ఫెయిల్ అయిన మగ మనిషి కావలెను.T:6:30PM-11PM, Rest - 11 - 5:30 AM 9885282786

■ తాడికొండ టిరు ముందు గల HPCL పెట్రోల్ బంకు నందు పనిచేయుటకు పంపుబాయ్స్ లేదా గరల్స్ కావలెను. పార్ట్‌టైమ్/ఫుల్‌టైమ్. ఆకర్షణీయమైనజీతం 9849818995, 9666000756

■ గుంటూరు, కాలేజిలోని చిన్న క్యాంటీన్ నందు సూమారు 50మందిపైగా టీ,టిఫిన్ చేయుటకు ఉ॥8గం॥ నుండి సా॥ 6:00 వరకు చేసే అనుభవం కలిగిన సీనియర్‌మహిళలుకావలెను 8977365999

■ నిత్యసాయి వెంకటేశ్వర జనరల్ స్టోర్స్ : మా షాపు నందు పనిచేయుటకు హెల్పర్స్ కావలెను. జంట్స్:10000, లేడీస్:8000. గుంటూరు సిటీ లోకల్ వారికి మాత్రమే 9440533554

■ గుంటూరు కొత్తపేటలోని హాస్పిటల్ నందు M/F ANM, GNM నర్సింగ్‌స్టాఫ్, లేడి రిసెప్షనిస్ట్, మార్కెటింగ్ చేయుటకు యువకులు & ఆయాలు కావలెను. 9963287870

■ గుంటూరులో ప్రముఖ రియల్‌ఎస్టేట్ కంపెనీ నందు మార్కెటింగ్ మేనేజర్‌గా పని చేయుటకు MBA మార్కెటింగ్ చదివిన స్త్రీ/పురుష అభ్యర్థులు కావలెను. జీతం 20వేలు మరియు అలవెన్సులు 50వేలు వరకు. 9542883816

■ ప్రముఖ స్కూల్‌లో పనిచేయుటకు 10th, ఇంటర్, చదివిన యువతీ / యువకులు కావలెను. ఆకర్షణీయమైన జీతం ఇవ్వబడును. సంప్ర॥ 9550029851

■ సత్తెనపల్లి నందు పనిచేయుటకు డేటా ఎంట్రీ ఆపరేటర్ కావలెను. అర్హత: 10th, ఇంటర్, డిగ్రీ మరియు బేసిక్ కంప్యూటర్ నాలెడ్జ్. సంప్ర॥ 7013894058. rameshchava6666@gmail.com

■ తెనాలిలోని వి-కార్డియాక్ హాస్పిటల్ నందు పనిచేయుటకు మేనేజర్స్ (1సం॥ అనుభవం), నర్సింగ్ సూపర్‌వైజర్, నర్సింగ్ స్టాఫ్, ఫార్మసిస్ట్ (మేల్) కావలెను. 08644-355799 / 7095220001

■ ఫ్యాకల్టీస్ కావలెను. అర్థమేటిక్, రీజనింగ్ హిస్టరీ, పాలిటీ, జాగ్రఫీ, ఎకానమీ, టెన్త్ & ఇంటర్ ఆల్ సబ్జెక్ట్స్ (ఆబ్జెక్టివ్) బి.టెక్, మాథ్స్, కెమిస్ట్రీ & ఆల్ సబ్జెక్ట్స్, గుంటూరు. 8639024439

■ గుంటూరు & తెనాలి నందు గల ప్రముఖ కళాశాలలో పనిచేయుటకు లేడి టెలికాలర్స్ & లేడి కంప్యూటర్ ఆపరేటర్స్ & MLT బోధించుటకు ఫ్యాకల్టీ కావలెను. 9182178359, 8885999177

■ తెనాలిలోని ప్రముఖ ఎలక్ట్రికల్ షాపు నందు పనిచేయుటకు గుమస్తాలు కావలెను. అనుభవం బట్టి మంచిజీతం. సంప్రదించండి. 8639636655

■ తాడికొండ టిరు ముందు గల HPCL పెట్రోల్‌బంకు నందు పనిచేయుటకు పంప్ బాయ్స్ లేదా గరల్స్ కావలెను. పార్ట్‌టైమ్/ఫుల్‌టైమ్ ఆకర్షణీయమైనజీతం 9849818995, 9666000756

PRO కావలెను

గుంటూరులోని హాస్పిటల్ నందు పనిచేయుటకు అనుభవజ్ఞులైన PROలు కావలెను.

ఆకర్షణీయమైన జీతం

సెల్: 81798 43432

■ Wanted Service Technicians, Office Executives, Office boy for Ashok Leyland Service Dealer Contact: 8499017199, 9346004721

■ గొప్ప సదవకాశం: రియల్ఎస్టేట్ సంస్థలో GM, మార్కెటింగ్ మేనేజర్‌గా చేయుటకు ఇంటర్/ డిగ్రీ అర్హత గలవారు కావలెను. మంచి ప్యాకేజీ ఇవ్వబడును. 9618889846

■ ప్రముఖ ఫుడ్ ప్రాడక్ట్స్ మ్యానుఫ్యాక్చరింగ్ కంపెనీ నందు పనిచేయుటకు డ్రైవర్లు, డెలివరీ బాయ్స్, హెల్పర్స్ కావలెను. 8142499939, 8142099909

■ యూరప్‌లో అందరికి జాబ్స్ అన్ని రకాల పనులు ఉద్యోగాలు కలవు. ఆడ మరియు మగవారికి వయస్సు 20-50, 10th పాస్/ఫెయిల్, అడ్వాన్స్ కట్టనక్కరలేదు. అగ్రిమెంట్ ఇవ్వబడును. మీరు యూరప్‌లో పని చెయ్యాలనుకుంటే సంప్రదించండి. 6304981588

■ ఆయిల్ కంపెనీ నందు ఫుల్ టైం వర్క్ చేయుటకు GST, IT రిటర్న్స్ నందు అనుభవం కలిగిన అకౌంటెంట్ మరియు షాప్‌లో వర్క్ చేయుటకు 10th క్లాస్ చదివిన వారు మరియు ముఠా వాళ్ళు కావలెను. గుంటూరు సిటీ లోకల్ వారు మాత్రమే. సెల్: 8142842888, 8712346578

■ గుంటూరు ముట్లుగుంటలోని ప్రముఖ ల్యాబ్ నందు వర్క్ చేయుటకు లేడీ ల్యాబ్ టెక్నీషియన్, శాంపిల్ కలెక్షన్ బాయ్స్ కావలెను 9505772444, 7997257116

■ శ్రీ వీరాంజనేయ స్వామి ఎంటర్‌ప్రైజెస్, జిన్నాటవర్ సెంటర్ గుంటూరు వాచ్‌షాపు నందు పనిచేయుటకు హెల్పర్లు, వాచ్ మెకానిక్స్ కావలెను 9247260700,9533620007

■ Wanted D-Pharmacy, B-Pharmacist, 8H Shift and experience Lady computer operator, ANM, GNM Nursing staff Cont: 8498999939, 9848992600

■ ప్రముఖ నేషనల్ కంపెనీ నందు మండలవారిగా స్టాకిస్టులు కావలెను. మా వద్ద ఫార్మా, అగ్రి, హోమ్ ఫీమేల్, న్యూట్రా కేర్ ప్రాడక్ట్స్ కలవు. సంప్ర॥ 8297321323

■ ఏజెంట్లు స్త్రీ/పు కావలెను. కమిషన్ + జీతం 7500 మన ఇంటికి కావలసిన నిత్యవసర కిరాణా మనకి తెలిసిన మిత్రులకి మన రిలేషన్స్‌కి చెప్పి ఆర్డర్ బుక్ చేస్తే డెలివరీ ఫ్రీ. 9393836669

■ మ్యారేజి బ్యూరో నందు పనిచేయుటకు 10 మంది ఫిమేల్ మేనేజర్స్ కావలెను. అర్హత: డిగ్రి నుండి PG టైపింగ్ స్పీడ్ ఉండాలి ఏదైనా కంపెనీలో 3 నుండి 5సం॥లు అనుభవం కల్గి ఉండాలి. వయస్సు 25 నుండి 40సం॥లు జీతం: 15,000 నుండి 25,000. సం॥ సెల్: 8500538555, 9640633359. గుంటూరు

■ ప్రముఖ సంస్థలో మేల్ సెక్యూరిటీ గార్డ్స్ (12గం) చీరాల నందు (8గం) బాపట్ల నందు డ్యూటీ చేయుటకు కావలెను. 10పాస్ అయిఉండాలి. సంప్రదించండి. 8106220281/6300049654

■ తెనాలిలోని శ్రీకాంతి హోమ్‌కేర్ నందు పని చేయుటకు ఆయాలు, నర్సులు, బెడ్ టేకర్స్ అర్జంటుగా కావలెను. సంప్రదించండి. జీతం: 15వేలు-20వేలు. 7995123705, 7893145549

■ పంజాబ్ నేషనల్ బ్యాంక్ మెట్‌లైఫ్‌లో డిస్ట్రిబ్యూషన్ మేనేజర్స్, ఇన్సూరెన్స్ మేనేజర్స్, అడ్వైజర్స్ కావలెను. P/T వర్క్ ఫ్రం హోమ్ శాలరీ+ ఇన్సెంటివ్స్+ కమిషన్. టీమ్ బిల్డింగ్ మాత్రమే. 9949839400

■ గుంటూరు నందు కమీషన్ బేసిక్ పై మార్కెటింగ్ చేసేవారికి గొప్ప అవకాశం. Qul : 10th & Above. Cont 9491197797

■ రామా పెయింట్ షాపులో పనిచేయుటకు హెల్పర్స్ కావలెను. వయస్సు : 18సం॥ నుండి 35సం॥లోపు పట్నం బజారు, గుంటూరు. 7013845890

■ వృద్ధులను,పేషెంట్‌లను వారిఇంటివద్దనే ఉండి వారి అన్ని పనులను చూసుకొనుటకు నర్సులు, RMPలు, కాంపౌండర్లు VJAలో ప్రముఖ హోంకేర్ ఆఫీస్‌కి కావలెను. జీ: 15-20K, వసతి+భో॥ 90100 35569, 82478 73428

■ ఇంటి దగ్గర ఉండి మా కంపెనీ బల్బులు ఫిట్‌చేసి ఇవ్వడం ద్వారా నెలకి రూ.15 వేలు ఆపైన జీతం కలదు. మరిన్ని వివరాలకు సంప్ర : 90631 32743

■ ఉద్యోగాలు: కంపెనీలో జాబ్ చేయుటకు 28 సం॥లోపు 23 మంది యువకులు కావలెను. ఫీజు లేదు, రూం ఫ్రీ. Q: 10th, ఇంటర్, డిగ్రీ P/F, సంప్ర॥ VJA, Ph: 7730020450, 9100939935.

■ Wanted Pharma Sales Executives for Seron Pharma Pvt. Ltd., Chennai (Brand leaders - Ecolite / Synof) With-min. 6months Experience for Guntur, HQ Contact: 9600091356, 9840422539, Mail: seronindia@yahoo.co.in

■ హరేకృష్ణ హోంకేర్, హైదరాబాద్ నందు వృద్ధుల ను, పేషెంట్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను, ఫ్రీ వసతి+భోజనం. జీతం: 18k ఏజెంట్ కమీషన్ 2k, ఫోన్ : 9849258889, 9849468889

■ టీటీ కంపెనీ, టీటీలు అమ్ముటకు మంచి వాక్చాతుర్యం కలిగిన, సేల్స్ రంగం నందు అనుభవంగల సేల్స్ మెన్ గుంటూరు పట్టణ & పరిసర ప్రాంతాల్లో అమ్ముటకు కావలెను. జీతం: 10,000. ఫోన్ 7013821199

■ Wanted Only Diplomo Civil Engineer to work Bank Valuer Office at Guntur Local Perfered. Ph : 94912 98349

■ టీడీ ఫార్మా ప్రై.లి. (చేపల మరియు రొయ్యల మేతల ఉత్పాదన) సంస్థ తరఫున విజయవాడలో చేపలు, రొయ్యలు, మేతలు మార్కెటింగ్ మరియు ఫామ్స్‌లో పనిచేయుటకు అనుభవం, అర్హత గల టెక్నీషియన్స్ (6 మంది) కావలెను. సం॥ 8008 57800, 94419 85418.

■ JOB VACANCY. Age 18 to 50, 10th to Any Degree, Office job 18,000 to 25,000, Work from home 15,000 to 18,000, ✆ 8792216342

గమనిక

సాక్షి తెలుగు దినపత్రికలో రోజూ ప్రచురించే క్లాసిఫైడ్ ప్రకటనలు చదివి, వాటిని నిశితంగా పరిశీలించిన పిదప ప్రతిస్పందించాల్సిందిగా మా పాఠకులను కోరుతున్నాము. ప్రకటనదారు తెలిపే లేదా క్లెయిమ్ చేసే వాటితో ఈ వార్తా పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

కుమార్తె మృతితో మనస్తాపం.. తల్లి ఆత్మహత్య

చిలకలూరిపేటటౌన్: కుమార్తె మరణించిందన్న మనస్థాపంతో తల్లి ఆత్మహత్య చేసుకున్న సంఘటన ఆలస్యంగా వెలుగు చూసింది. రూరల్ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం బాపట్ల జిల్లా పొలుసుపాడు గ్రామానికి చెందిన గేరా లక్ష్మి (40) కూలి పనులు చేసుకుంటూ జీవనం కొనసాగించేది. కొన్ని సంవత్సరాల కిందట మండలంలోని లింగంగుంట్ల గ్రామానికి చెందిన వ్యక్తికి కుమార్తెను ఇచ్చి వివాహం చేసింది. నెల కిందట కుమార్తె మృతి చెందింది. మూడు రోజుల కిందట మనవడు, మనవరాలిని చూడటానికి గ్రామానికి వచ్చిన లక్ష్మి శ్మశానవాటికలోకి వెళ్లి ఎవరూ లేని సమయంలో పురుగుల మందు సేవించి ఆత్మహత్య చేసుకుంది. అయితే ఎవరూ ఈ విషయం గమనించలేదు. ఈక్రమంలో శనివారం గ్రామానికి చెందిన వ్యక్తి మృతి చెందగా, అంత్యక్రియల నిమిత్తం శ్మశానానికి వెళ్లిన వారికి లక్ష్మి మృతదేహం కనిపించింది. దీంతో స్థానికులు రూరల్ పోలీసులకు సమాచారం అందించారు. మృతురాలి కుమారుడు నాగేశ్వరరావు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేస్తున్నారు.

రైలు కిందపడి వృద్ధుడు బలవన్మరణం

చీరాల రూరల్: వేటపాలెం మండలం దేశాయిపేట పంచాయతీ నీలకంఠాపురానికి చెందిన మాచర్ల అమరయ్య (65) గత 20 ఏళ్లుగా అనారోగ్యంతో బాధపడుతున్నాడు. మందులు వాడుతున్నప్పటికీ అతనికి ఉన్న వ్యాధుల తీవ్రత తగ్గలేదు. దీంతో మనస్థాపం చెందిన అతడు చీరాల-వేటపాలెం రైల్వే స్టేషన్‌ల మధ్య అప్‌లైన్‌లో శనివారం రైలుకిందపడి మృతి చెందినట్లు ఎస్‌ఐ తెలిపారు. ఘటనా స్థలాన్ని పరిశీలించిన ఎస్‌ఐ పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని చీరాల ప్రభుత్వాసుపత్రికి తరలించారు.

పారిశ్రామికాభివృద్ధిలో రామకృష్ణ సేవలు మరువలేనివి



కేసీపీ ఫ్యాక్టరీలోని వినాయక ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్న సంస్థ ప్రతినిధులు

మాచర్ల: రాష్ట్రంలో ఐదు దశాబ్దాలకు ముందే పరిశ్రమలు ఏర్పాటు చేసి వేలమందికి ఉపాధి కల్పించిన ఘనత స్వర్గీయ వెలగపూడి రామకృష్ణకు దక్కుతుందని కేసీపీ సంస్థ జనరల్ మేనేజర్ బీవీఎస్ చౌదరి అన్నారు. శనివారం స్వర్గీయ వెలగపూడి 127వ జయంత్యుత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ముందుగా పట్టణంలోని రింగురోడ్డులో రామకృష్ణ విగ్రహానికి, కేసీపీ సంస్థలోని విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. పట్టణంలోని చెన్నకేశవస్వామి దేవాలయం, వివిధ దేవాలయాలలో ప్రత్యేక పూజలు జరిపి అన్నదానం నిర్వహించారు. సాయంత్రం పట్టణంలోని పాత కిడ్స్ పాఠశాల ఆవరణలో వందలాది మంది కార్మికుల మధ్య రామకృష్ణ జయంతి వేడుకలను నిర్వహించి ఆయన సేవలను కొనియాడారు. ఈ సందర్భంగా కేసీపీ వెల్ఫేర్ ఆఫీసర్ వెంకటేశ్వరరావు, హెచ్‌ఆర్ మేనేజర్ శ్రీనివాసరావు, మైన్స్ మేనేజర్ రమణలు మాట్లాడుతూ ఈ ప్రాంతంలో విద్యాభివృద్ధికి స్థలాలిచ్చి పాఠశాల నిర్మాణంలో విశేష కృషి చేసిన ఘనత వెలగపూడి రామకృష్ణకే దక్కుతుందన్నారు. కిడ్స్ పాఠశాల హెచ్‌ఎం రామకృష్ణ శాస్త్రి, కేసీపీకి చెందిన పలువురు ఉద్యోగ సంఘ నాయకులు లక్ష్మీనారాయణ, మహేష్, లక్ష్మయ్య, రామకోటేశ్వరరావు, ఎస్.రామిరెడ్డి, చంద్రశేఖర్, నాగేశ్వరరావు, వెంకటేశ్వర్లు, బ్రహ్మం తదితరులు పాల్గొన్నారు.

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (Union Bank of India)

కొరిటిపాడు బ్రాంచ్

హరిహర మహల్ ఎదురుగా, కొరిటిపాడు, గుంటూరు - 522007. ఫోన్ నెం.: 0863-2251683, 2231993.

ఇ-మెయిల్ ఐడి: ubin0803146@unionbankofindia.bank

ఇ-వేలం అమ్మకం ప్రకటన (స్థిరాస్తుల అమ్మకం కొరకు)

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8(6) నిబంధనలతో చదివే సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 ప్రకారం స్థిరాస్తుల అమ్మకం కొరకు ఈ-వేలం అమ్మకం నోటీసు

[illegible] తేది.28.03.2023 న మునుపటి ఆంధ్రా బ్యాంక్, ప్రస్తుతము యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, కొరిటిపాడు బ్రాంచ్ కు చెల్లించవలసిన బకాయి సొమ్ము తేది.10.02.2022 నాటికి రూ.23,57,000/- [illegible] ఋణగ్రహీత(లు)/సహ-ఋణదారు(లు) / తనఖాదారు(లు) / హామీదారు(లు) : శ్రీ దేవరశెట్టి సైదారావు, తండ్రి : వెంకట కోటేశ్వర రావు, డి.నెం.4-5-71, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వెనుక, సత్తెనపల్లి, గుంటూరు జిల్లా, ఆంధ్రప్రదేశ్ - 522403. శ్రీ దేవరశెట్టి సైదారావు, తండ్రి : వెంకట కోటేశ్వర రావు, ఫ్లాటు నెం.401, "శ్రీరస్తు అపార్ట్‌మెంట్", 3వ అంతస్థు లో బి-బ్లాకు, డి.నెం.151/ఏ, గోరంట్ల లోని [illegible], గుంటూరు, ఆంధ్రప్రదేశ్-522006. శ్రీ దేవరశెట్టి లీలావతి, భర్త : సైదారావు, డి.నెం.4-5-71, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వెనుక, సత్తెనపల్లి, గుంటూరు జిల్లా, ఆంధ్రప్రదేశ్ - 522403. శ్రీ దేవరశెట్టి లీలావతి, భర్త : సైదారావు, ఫ్లాటు నెం.401, "శ్రీరస్తు అపార్ట్‌మెంట్", 3వ అంతస్థు లో బి-బ్లాకు, డి.నెం.151/ఏ, గోరంట్ల లోని [illegible], గుంటూరు, ఆంధ్రప్రదేశ్-522006. [illegible]

స్థిరాస్తుల వివరములు:

గుంటూరు, గోరంట్ల లోని [illegible] డి.నెం.151/ఏ వద్ద "శ్రీరస్తు అపార్ట్‌మెంట్" [illegible] 976 చ.అ.లు (కార్పెట్ ఏరియా 829 చ.అ.లు) [illegible] ఫ్లాట్ నెం.401 [illegible]

రిజర్వు ధర : రూ.21,22,000/-	ధరావత్తు : రూ.2,13,000/-	బిడ్ పెంపుదల : రూ.22,000/-

వేలం తేది మరియు సమయం : 28-03-2023, మ॥ గం॥ 3.00 గ॥ల నుండి సా॥ గం॥ 4.00 వరకు

[illegible] www.unionbankofindia.com [illegible]

సర్ఫేసి చట్టం 2002 యొక్క రూల్ 8(6) & 9(1) క్రింద చట్టబద్ధ 15 రోజుల అమ్మకం ప్రకటన

[illegible] సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002లోని రూలు 8(6) & 9(1) [illegible]

తేది : 03.03.2023 | సం/- చీఫ్ మేనేజర్ & అధీకృత అధికారి,

ప్రదేశం : గుంటూరు | యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, కొరిటిపాడు బ్రాంచ్

పంజాబ్ నేషనల్ బ్యాంక్ (భారత ప్రభుత్వ రంగ సంస్థ) ... విశ్వాసానికి మరో పేరు !

CIRCLE SASTRA CENTRE

27-33-40, మొదటి అంతస్థు, గూడవల్లి వారి వీధి, బీసెంట్ రోడ్ క్రాస్, గవర్నర్‌పేట, విజయవాడ-520002,

ఫోన్ : 0866-2571633, 2571634, E-Mail: cs8332@pnb.co.in

స్థిరాస్తుల అమ్మకం కొరకు అమ్మకం ప్రకటన

(సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 యొక్క రూల్ 8(6)లోని నిబంధనలతో చదువుకోవలసిన సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకము కొరకు ఇ-వేలం అమ్మకం ప్రకటన)

ఇందుమూలముగా నోటీసు జారీచేస్తూ, యావన్మంది ప్రజానీకానికి మరియు ప్రత్యేకంగా ఋణగ్రహీత(లు) & హామీదారు(లు)కు నోటీసు జారీచేస్తూ తెలియజేయునది ఏమనగా, దిగువ సెక్యూర్డు క్రెడిటార్ గారికి తనఖా ఉంచిన/ఛార్జిలో ఉన్న స్థిరాస్తులను నిర్మాణాత్మకంగా/భౌతికంగా / లాంఛనాత్మకంగా బ్యాంకు అధీకృత అధికారిగారు సెక్యూర్డు క్రెడిటార్ గారు స్వాధీనత తీసుకుని వాటిని "ఎక్కడ ఎలా ఉన్నది అక్కడ అలానే పద్ధతి, అక్కడ ఏమున్నదో అదే పద్ధతిపై" దిగువ పట్టికలో తెలిపిన తేదీలలో బ్యాంకు / సెక్యూర్డు క్రెడిటార్ గారు సదరు ఋణగ్రహీత(లు)/హామీదారు(లు) నుండి రావలసిన బకాయిలను వసూలు నిమిత్తం ఈ నోటీసు జారీచేస్తున్నారు. ప్రతి ఆస్తికి ఎదుట దిగువ పట్టికలో రిజర్వు ధర & ధరావత్తు వివరములు తెలుపబడినవి.

1) ఋణగ్రహీత పేరు/బ్యాంకుకు మొత్తం బకాయిలు: మెస్సర్స్ శ్రీ అనిత కాటన్ కార్పొరేషన్, (అకౌంట్ నెం. 019500870011516, 019500IL00000482 & 019500EG00000151) ప్రాతినిధ్యం వహిస్తున్న ప్రొప్రయిటర్ : శ్రీ కన్నెబోయిన హరి హర ప్రసాద్, డి.నెం.19/987(1), ఒగేరు రోడ్, బ్లాక్ టవర్ దగ్గర, చిలకలూరిపేట, గుంటూరు జిల్లా - 522616. హామీదారులు: శ్రీ జి. భవాని శంకర్, శ్రీమతి కె. మల్లేశ్వరి, శ్రీ కె. మోహన్ సాయి, బ్రాంచ్ ఆఫీసు: స్టేషన్ రోడ్డు, గుంటూరు-019500, డిమాండ్ నోటీసు తేది: 31-05-2022 ప్రకారం, తేది: 30-05-2022 నాటికి బకాయి రూ.3,86,16,180/- (అక్షరాల మూడు కోట్ల ఎనభై ఆరు లక్షల పదహారు వేల నూట ఎనభై రూపాయలు మాత్రమే) మరియు తేది. 31-05-2022 నుండి తదుపరి వడ్డీ, ఛార్జీలు మరియు వ్యయాలు (డిమాండ్ నోటీసు తరువాత ఏవైనా చెల్లింపు ఉన్న యెడల మినహాయించబడును). లాంఛనాత్మక స్వాధీనతా తేది : 08-08-2022.

బయానా చెల్లింపునకు ఆఖరు తేది : 23-03-2023, సాయంత్రం 4 గం॥ల లోపు | బిడ్ పెంపుదల మొత్తం : 10,000/-

ఇ-వేలం తేది మరియు సమయం : 24-03-2023 ఉ॥ 11.00 గం॥ల నుండి మ॥ 2.00 గం॥ల వరకు

సెక్యూరిటీ / ఆస్తుల వివరాలు మరియు ఆస్తుల యజమాని / తనఖా పెట్టిన వ్యక్తి పేరు	రిజర్వు ధర	బయానా (ఇఎమ్‌డి)
శ్రీ కన్నెబోయిన హరి హరప్రసాద్, తండ్రి : కన్నెబోయిన రామారావు గారి పేరున గల ఆస్తి: డాక్యుమెంట్ నెం.231/2014, తేది.06.01.2014 ప్రకారం: గుంటూరు మున్సిపల్ కార్పొరేషన్, సుద్దపల్లి డొంకరోడ్డు, యాదవుల బజారు ఎక్స్‌టెన్షన్, డి.నెం.713 వద్ద మొత్తం 492.60 చ॥గ॥లు లేదా 411.81 చ॥మీ॥ల విస్తీర్ణం గల భూమి యావత్తు ఆస్తి. హద్దులు: తూర్పు : ఆరాధ్యుల అంజయ్య గారి ఆస్తి - 55.60 అ॥లు, పడమర : 30.00 అ॥ల వెడల్పు రోడ్డు - 53.08 అ॥లు, మరియు దక్షిణం : కన్నెబోయిన విజయ లక్ష్మి & అంకనాగ లక్ష్మి గార్ల ఆస్తి - 81.03 అ॥లు, ఉత్తరం : చింత్ర దేవి ప్రసాద్ గారి ఆస్తి - 81.03 అ॥లు.,	రూ. 28.40 లక్షలు	రూ. 2.48 లక్షలు
శ్రీమతి కన్నెబోయిన మల్లేశ్వరి, భర్త : రామారావు గారి పేరున గల ఆస్తి: డాక్యుమెంట్ నెం.4494/2013, తేది.26.07.2013 ప్రకారం: గుంటూరు జిల్లా, చిలకలూరిపేట మున్సిపాలిటీ & మండలం, గొబ్బాటి వారి వీధి, బ్లాక్ నెం.7, డి.నెం.56/1 వద్ద 96.94 చ॥గ॥లు లేదా 81.04 చ॥మీ॥ల విస్తీర్ణం గల భూమి అందు గల డోర్ నెం.7-186-28తో గల నివాస భవనం యావత్తు ఆస్తి. హద్దులు: తూర్పు : రామబోయిన అంజనేయులు గారి ఆస్తి - 22.00 అ॥లు, దక్షిణం : యలగాల రాధాకృష్ణ మూర్తి మరియు ఇతరుల ఆస్తి - 39.80 అ॥లు, పడమర : అమ్మకందారుల మిగిలిన ఆస్తి - 22.00 అ॥లు., మరియు ఉత్తరం : 8.00 అ॥ల వెడల్పు రోడ్డు - 39.80 అ॥లు.,	రూ. 15.40 లక్షలు	రూ. 1.54 లక్షలు

2) ఋణగ్రహీత పేరు/బ్యాంకుకు మొత్తం బకాయిలు: మెస్సర్స్ శశాంక్ ఎంటర్ ప్రైజెస్, (అకౌంట్ నెంబు : 019500870010933, 019500IL00000446) ప్రాతినిధ్యం వహిస్తున్న శ్రీ కొండెబోయిన నాగేశ్వర రావు, డోర్ నెం.17-89, పాటిమీద, చిలకలూరిపేట పోస్ట్, గుంటూరు జిల్లా, ఆంధ్రప్రదేశ్, పంజాబ్ నేషనల్ బ్యాంక్, స్టేషన్ రోడ్డు, గుంటూరు (019500), డిమాండ్ నోటీసు తేది.08-04-2021 ప్రకారం తేది: 31-03-2021 నాటికి బకాయి రూ.2,56,71,455.76 పై. మరియు తేది.01-04-2021 నుండి తదుపరి వడ్డీ, ఛార్జీలు, వ్యయాలు (డిమాండ్ నోటీసు తరువాత ఏవైనా చెల్లింపు ఉన్న యెడల మినహాయించబడును). లాంఛనాత్మక స్వాధీనతా తేది : 08-07-2021

బయానా చెల్లింపునకు ఆఖరు తేది : 23-03-2023, సాయంత్రం 4 గం॥ల లోపు | బిడ్ పెంపుదల మొత్తం : 10,000/-

ఇ-వేలం తేది మరియు సమయం : 24-03-2023 ఉ॥ 11.00 గం॥ల నుండి మ॥ 2.00 గం॥ల వరకు

సెక్యూరిటీ / ఆస్తుల వివరాలు మరియు ఆస్తుల యజమాని / తనఖా పెట్టిన వ్యక్తి పేరు	రిజర్వు ధర	బయానా (ఇఎమ్‌డి)
శ్రీ కొండెబోయిన నాగేశ్వరరావు గారి పేరున గల ఆస్తి డాక్యుమెంట్ నెం.4168/2013 ప్రకారం: నరసరావుపేట రిజిస్ట్రేషన్ జిల్లా, చిలకలూరిపేట సబ్ డిస్ట్రిక్ట్, చిలకలూరిపేట మున్సిపల్ ఏరియా, పసుమర్రు గ్రామం, 17 వ బ్లాక్, డి.నెం.756/ఏలోని డి.నెం.17-226,194 చ॥గ॥ల స్థలం. హద్దులు: తూర్పు: కొండెబోయిన పూర్ణచంద్రరావు గారికి అమ్మిన స్థలం, దక్షిణం: మున్సిపల్ రోడ్డు, పడమర: దేవిశెట్టి వీరయ్య గారి స్థలం, ఉత్తరం: మెట్టు సోమయ్య గారి స్థలం.	రూ. 18.20 లక్షలు	రూ. 1.82 లక్షలు
శ్రీ కొండెబోయిన నాగేశ్వరరావు గారి పేరున గల ఆస్తి డాక్యుమెంట్ నెం.2683/2012 ప్రకారం: నరసరావుపేట రిజిస్ట్రేషన్ జిల్లా, చిలకలూరిపేట సబ్ డిస్ట్రిక్ట్, చిలకలూరిపేట మున్సిపల్ ఏరియాలో, పురుషోత్తంపట్నం, డి.నెం.492లోని ఎ.0.24 సెంట్లు లేదా 0.096 హెక్టార్ల అసంపూర్ణ మెట్ట భూమి. హద్దులు: తూర్పు: కోట నారాయణ గారి స్థలం, దక్షిణం: సర్కిల్ పోరంబోకు, పడమర: కె.నాగేశ్వరరావు గారి స్థలం, ఉత్తరం: వాగు.	రూ. 16.80 లక్షలు	రూ. 1.68 లక్షలు
శ్రీ కొండెబోయిన నాగేశ్వరరావు గారి పేరున గల ఆస్తి డాక్యుమెంట్ నెం.2701/2013 ప్రకారం: నరసరావుపేట రిజిస్ట్రేషన్ జిల్లా, చిలకలూరిపేట సబ్ డిస్ట్రిక్ట్, చిలకలూరిపేట మున్సిపల్ ఏరియాలో, పసుమర్రు గ్రామం, 17 వ బ్లాక్, పాత డి.నెం.17-74, కొత్త డి.నెం.17-89తోగల భవనంకు దక్షిణంవైపు డి.నెం.756/ఏలోని 41.67 చ॥గ॥లలో క్రింది, మొదటి మరియు రెండవ అంతస్తులతో కూడిన భవనం. హద్దులు: తూర్పు: మున్సిపల్ రోడ్డు, దక్షిణం: గల్లి బజార్, పడమర: ఈ ఆస్తికి మరియు బుచ్చి హనుమంతరావు గారి ఆస్తులకు మధ్యగల ఉమ్మడి గోడ, ఉత్తరం: కె.పూర్ణచంద్రరావు గారికి ఇచ్చిన ఆస్తుల ఉమ్మడిగోడ.	రూ. 11.50 లక్షలు	రూ. 1.15 లక్షలు
శ్రీ కొండెబోయిన నాగేశ్వరరావు గారి పేరున గల ఆస్తి డాక్యుమెంట్ నెం.3422/2011 ప్రకారం: నరసరావుపేట రిజిస్ట్రేషన్ జిల్లా, చిలకలూరిపేట సబ్ డిస్ట్రిక్ట్, చిలకలూరిపేట మున్సిపల్ ఏరియాలో, పురుషోత్తంపట్నం, 1వ బ్లాక్, డి.నెం.495లోని ఎ.2.25 సెంట్లలో 0.30 సెంట్లు లేదా 0.121 హెక్టార్ల అసంపూర్ణ మెట్ట భూమి శ్రీ కొండెబోయిన నాగేశ్వరరావు గారి పేరున కలదు. హద్దులు: తూర్పు: సర్కారు డొంక, దక్షిణం: చేబ్రోలు అనిల్ కుమార్ మొదలగు వారి భూమి, పడమర: చేబ్రోలు అనిల్ కుమార్ మొదలగు వారి భూమి, ఉత్తరం: గ్రామకంఠం పోరంబోకు యొక్క భూమి.	రూ. 26.30 లక్షలు	రూ. 2.63 లక్షలు
శ్రీ కొండెబోయిన నాగేశ్వరరావు గారి పేరున గల ఆస్తి డాక్యుమెంట్ నెం.3087/2018 ప్రకారం: నరసరావుపేట రిజిస్ట్రేషన్ జిల్లా, చిలకలూరిపేట సబ్ డిస్ట్రిక్ట్, చిలకలూరిపేట మున్సిపల్ ఏరియాలో, పురుషోత్తంపట్నం గ్రామం, డి.నెం.366/ఏ1/సి3లోని ఎ.0.50 సెంట్ల భూమి. హద్దులు: తూర్పు: డొంక, దక్షిణం: పి.వర్ధనమ్మ గారి భూమి, పడమర: మరిశెట్టి రామకోటేశ్వరమ్మ గారి భూమి, ఉత్తరం: దేవిరెడ్డి రామచంద్రుడు గారి భూమి.	రూ. 21.60 లక్షలు	రూ. 2.16 లక్షలు
శ్రీ కొండెబోయిన నాగేశ్వరరావు గారి పేరున గల ఆస్తి డాక్యుమెంట్ నెం.2287/2018 ప్రకారం: నరసరావుపేట రిజిస్ట్రేషన్ జిల్లా, చిలకలూరిపేట సబ్ డిస్ట్రిక్ట్, చిలకలూరిపేట మున్సిపల్ ఏరియాలో, పురుషోత్తంపట్నం గ్రామం, 37 వ బ్లాక్, సమీప డి.నెం.37-378, ప్లాట్ నెం.2తో డి.నెం.283/1లోని 340.66 చ॥గ॥లు స్థలం. హద్దులు: తూర్పు: షేక్ ట్రఫితుల్లాహ్ గారి భూమి, దక్షిణం: ప్లాట్ నెం.3, స్థలం 42 అ॥లు, పడమర: 20 అ॥ల వెడల్పు బజార్, ఉత్తరం: ప్లాట్ నెం.1, స్థలం 42 అ॥లు.	రూ. 16.00 లక్షలు	రూ. 1.60 లక్షలు
శ్రీ కొండెబోయిన నాగేశ్వరరావు గారి పేరున గల ఆస్తి డాక్యుమెంట్ నెం.1768/2014 ప్రకారం: నరసరావుపేట రిజిస్ట్రేషన్ జిల్లా, పిడుగురాళ్ళ యస్ఆర్ఓ, రాజుపాలెం మండలం, నెమలిపురి గ్రామపంచాయితీ ఏరియా, నెమలిపురి గ్రామం, డి నెం.156/47/1లోని ఒక ఎకరం భూమి. హద్దులు: తూర్పు: కొండెబోయిన అక్కమ్మ గారి భూమి, దక్షిణం: గాడిబోయిన శ్రీను గారి భూమి, పడమర: గాడిబోయిన కొండలు గారి భూమి, ఉత్తరం: దారి.	రూ. 36.00 లక్షలు	రూ. 3.60 లక్షలు
శ్రీ కొండెబోయిన నాగేశ్వరరావు గారి పేరున గల ఆస్తి డాక్యుమెంట్ నెం.1179/2012 ప్రకారం: నరసరావుపేట రిజిస్ట్రేషన్ జిల్లా, పిడుగురాళ్ళ యస్ఆర్ఓ, రాజుపాలెం మండలం, నెమలిపురి గ్రామపంచాయితీ ఏరియా, నెమలిపురి గ్రామం, డి నెం.156/46/1లోని ఎ.0.485 సెంట్లు లేదా 2347.40 చ॥గ॥లు స్థలం. హద్దులు: తూర్పు: పిట్టల రాజు గారి భూమి, దక్షిణం: గాడిబోయిన శ్రీను గారి భూమి, పడమర: అమ్మకందారుల మిగిలిన భూమి, ఉత్తరం: దాతలు మరియు ఎదుపాటి వెంగయ్య మరియు ఇతరులు వొదిలిన దారి.	రూ. 17.50 లక్షలు	రూ. 1.75 లక్షలు
శ్రీ కొండెబోయిన నాగేశ్వరరావు గారి పేరున గల ఆస్తి డాక్యుమెంట్ నెం.9532/2015 ప్రకారం: నరసరావుపేట రిజిస్ట్రేషన్ జిల్లా, చిలకలూరిపేట సబ్ డిస్ట్రిక్ట్, చిలకలూరిపేట మున్సిపల్ ఏరియా, పసుమర్రు గ్రామం, బ్లాక్ నెం.12, చిలకలూరిపేట మున్సిపల్ డి.నెం.12-1160, డి.నెం.754/ఏలోని 459.95 చ॥గ॥లు స్థలం. హద్దులు: తూర్పు: 12 అ॥ల వెడల్పు బజార్, దక్షిణం: కె.వెంకటేశ్వర్లు గారి భూమి, పడమర: కె.వెంకటేశ్వర్లు గారి భూమి, ఉత్తరం: పోతుగంటి వెంకట శివ రామబ్రహ్మం మరియు ఇతరులు భూమి.	రూ. 25.50 లక్షలు	రూ. 2.55 లక్షలు
శ్రీ కొండెబోయిన నాగేశ్వరరావు గారి పేరున గల ఆస్తి డాక్యుమెంట్ నెం.1572/1996 ప్రకారం: నరసరావుపేట రిజిస్ట్రేషన్ జిల్లా, చిలకలూరిపేట సబ్ డిస్ట్రిక్ట్, చిలకలూరిపేట మున్సిపల్ ఏరియా, పురుషోత్తపట్నం, డి.నెం.492లోని 0.24 సెంట్లు లేదా 1161.60 చ॥గ॥ల అసంపూర్ణ మెట్ట భూమి. హద్దులు: తూర్పు: కొండెబోయిన పూర్ణరావు గారి భూమి, దక్షిణం:సర్కారు పోరంబోకు భూమి, పడమర: జంగ పున్నయ్య గారి స్థలం, ఉత్తరం: వాగు.	రూ. 14.90 లక్షలు	రూ. 1.49 లక్షలు

ఇ-వేలం నియమ నిబంధనలు:

1. సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్సు 2002 లోని నియమ & నిబంధనలను అనుసరించి దిగువ తదుపరి తెలిపిన నిబంధనలను అనుసరించి అమ్మకం జరుపబడును.
2. ఆస్తులను 'ఎక్కడ ఎలా ఉన్నవి అక్కడ అలాగే పద్ధతి, అక్కడ ఏమున్నవో అదే పద్ధతిపై" విక్రయించబడతాయి.
3. అధీకృత అధికారి గారి వద్దగల పైన తెలిపిన షెడ్యూలులోని సెక్యూర్డు ఆస్తికి సంబంధించిన ఉత్తమ వివరముల మేరకు తెలుపబడినవి. కాని సదరు వివరములలోని తప్పులకు, తప్పుడు వివరములకు, వదిలివేయబడుటలకు అధీకృత అధికారి గారి సమాధానం తెలుపవలసిన అవసరం లేదు.
4. అమ్మకం ఇ-వేలం పోర్టల్ https://www.mstcecommerce.com ద్వారా ఆన్‌లైన్‌లో దిగువ సంతకందారు తేది.24-03-2023 ఉదయం 11.00 గం॥ల నుండి మ॥2.00 గం॥ల వరకు నిర్వహించబడును.
5. అమ్మకం యొక్క పూర్తి వివరములతో నియమ నిబంధనల కొరకు దయచేసి www.ibapi.in, www.tender.gov.in, www.mstcecommerce.com, https://eprocure.gov.in/epublish/app వెబ్‌సైటులు చూడవలెను.

తేది : 04-03-2023 | సం/- అధీకృత అధికారి

ప్రదేశం : విజయవాడ | పంజాబ్ నేషనల్ బ్యాంక్

SARFAESI చట్టం 2002 లోని రూలు 8(6) ప్రకారం చట్టబద్ధమైన అమ్మకం ప్రకటన